# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 11
పేజీలు : 08 | వెల: రూ.5/-
గురువారం
సెప్టెంబర్ 19, 2024

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




2లో..

## తెలుగు విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథుని పేరు సముచితం

హైకోర్ట్ న్యాయవాది రాజేంద్ర ప్రకాశ్



8లో..

## ప్రారంభమైన పితృపక్షాలు

- భాద్రపద విదియ నుండి అమావస్యవరకు
- పితృకర్మలు ఆచరించడానికి అనువైన సమయం
- 15 రోజుల పాటు ప్రతిరోజు చేయవచ్చు
- పితృదోషాలు తొలగిపోయి, వంశవృద్ధికి అనుకూలం
- కాకి రూపంలో సంచరించనున్న పితృదేవతలు !

## తెలంగాణ రైతులకు శుభవార్త

దసరాకు రైతు భరోసా డబ్బులు..!



2లో..



8లో..

ఘనంగా నర్సంపేట ప్రభుత్వ

## వైద్య కళాశాల ప్రారంభోత్సం

హాజరైన మంత్రులు పొంగులేటి, దామోదర, కొండా సురేఖ



8లో..

రాష్ట్రంలోనే ఏకైక

## రీజినల్ సైన్స్ సెంటర్

వరంగల్ రీజినల్ సైన్స్ సెంటర్ సందర్శన



2లో..

## వార్డెన్ కు దేహశుద్ది

- మహబూబాబాద్ లో సంఘటన
- విద్యార్థినితో అసభ్యకరణ ప్రవర్తనే కారణం
- చితకబాదిన తల్లిదండ్రులు, బంధువులు
- విధుల నుంచి తొలగించాలని డిమాండ్

# ఉచిత పథకాలు పెనుభారం




## దుబారాలపై నోరుమెదపరేం..!

- పాలకుల తీరుతో తీవ్ర నష్టం
- వరదలా ఉచిత పథకాలు
- ఆర్థిక పరిస్థితి తెలుసుకొని మసలుకోవాలి
- అప్పుడే పేదరిక నిర్మూలన సాధ్యం

పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ఏ ప్రభుత్వాలైన కొత్తగా పథకాలను రూపకల్పన చేసి ప్రవేశ పెడతాయి. ఉచిత పథకాలు ఎన్నికల హామీగా ఇచ్చి వాటి అమలుకు ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేకున్నా పాలకులు రుణాలు తెచ్చి మరీ మన నెత్తి మీద అప్పుల కుప్ప పెడుతున్నారు. దేశ వ్యాప్తంగా అమలవుతున్న ఉచిత రేషన్ పథకంలో ఎంత మంది నిజంగా లబ్ధి పొందుతున్నారో జగమెరిగిన సత్యం. ఆ పథకం లక్ష్యం నీరుగారి మరికొంత మందికి వరంగా మారిన వైనం అందరికి తెలిసిన విషయమే. ఇలాంటి ఉచిత పథకాలు నిజమైన లబ్ధిదారులకు అంది పేదరిక నిర్మూలన జరిగితే అది దేశాభివృద్ధికి ఉపయోగపడుతుంది. కానీ, నేటి పాలకుల తీరుతో ఆ లక్ష్యానికి తూట్లు పడుతున్నాయి. దీంతో రాష్ట్రాలు అప్పుల భారంతో సతమతవుతున్నాయి. తెలంగాణలో ఫ్రీ బస్, రూ.500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంట్ లాంటి పథకాలను రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించకున్నా ప్రభుత్వం అమలు చేస్తోంది. అయితే దీని భారం అటు తిరిగి, ఇటు తిరిగి మళ్లీ రాష్ట్ర ప్రజలపైనే పడుతుందన్న విషయం మనం మరిచిపోవద్దు..

- వరంగల్ వాయిస్, ప్రతినిధి

వివరాలు 2లో..

# ఉచిత పథకాలు పెనుభారం



- దుబారాలపై నోరుమెదపరేం..!
- పాలకుల తీరుతో తీవ్ర నష్టం
- వరదలా ఉచిత పథకాలు
- ఆర్థిక పరిస్థితి తెలుసుకొని మసలుకోవాలి
- అప్పుడే పేదరిక నిర్మూలన సాధ్యం

**వరంగల్ వాయిస్, ప్రతినిధి:** పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ఏ ప్రభుత్వాలైన కొత్తగా పథకాలను రూపకల్పన చేసి ప్రవేశ పెడతాయి. ఉచిత పథకాలు ఎన్నికల హామీగా ఇచ్చి వాటి అమలుకు ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేకున్నా పాలకులు రుణాలు తెచ్చి మరీ మన నెత్తి మీద అప్పుల కుప్ప పెడుతున్నారు. దేశ వ్యాప్తంగా అమలవుతున్న ఉచిత రేషన్ పథకంలో ఎంత మంది నిజంగా లబ్ధి పొందుతున్నారో జగమెరిగిన సత్యం. ఆ పథకం లక్ష్యం నీరుగారి మరికొంత మందికి వరంగా మారిన వైనం అందరికి తెలిసిన విషయమే. ఇలాంటి ఉచిత పథకాలు నిజమైన లబ్ధిదారులకు అంది పేదరిక నిర్మూలన జరిగితే అది దేశాభివృద్ధికి ఉపయోగపడుతుంది. కానీ, నేటి పాలకుల తీరుతో ఆ లక్ష్యానికి తూట్లు పడుతున్నాయి. దీంతో రాష్ట్రాలు అప్పుల భారంతో సతమతవుతున్నాయి. తెలంగాణలో ఫ్రీ బస్, రూ.500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంట్ లాంటి పథకాలను రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించకున్నా ప్రభుత్వం అమలు చేస్తోంది. అయితే దీని భారం అటు తిరిగి, ఇటు తిరిగి మళ్లీ రాష్ట్ర ప్రజలపైనే పడుతుందన్న విషయం మనం మరిచిపోవద్దు..




గతంలో కేసీఆర్ అధికారంలోకి రాగానే సకలజనుల సర్వే చేపట్టారు. అందులో ప్రజల వివరాలు అన్నీ నమోదయ్యాయి. వాటిని ఏం చేశారో తెలియదు. ఇప్పుడు కొత్తగా బీసీ గణన అంటున్నారు. కొత్తగా రేషన్ కార్డులు అంటున్నారు. ఇలా సర్వేలతో కాలం గడిపే బదులు ప్రజలకు ఏదైనా ప్రొఫార్మా అందిస్తే వారే గ్రామస్థాయిలో తమ ఆదాయ వ్యవయాలు, కులవృత్తులు, ఆస్తులు వంటి వివరాలు తెలియజేస్తారు. వాటి ఆధారంగా ప్రజల ఆర్థిక పరిస్థితి తెలుసుకుని పథకాలు అమలు చేయాలి. అప్పుడే పేదరిక నిర్మూలన జరగుతుంది. రాష్ట్రం ఏదైనా ఆర్థిక సమర్థత ఎంతన్నది బేరీజు వేయాలి. ఇల్లు మొదలకుని అన్ని వ్యక్తిగత వివరాలు సేకరించాలి. తెలంగాణలో కొత్త రేషన్ కార్డులకు తెరలేపారు. ఇప్పుడు ఇళ్లు, కార్డులు అనగానే ప్రతి ఒక్కరూ అర్హులమేనని తమ వివరాలను సిద్ధం చేసుకుంటున్నారు. దీనికి ప్రాతిపదిక ఏదైనా పక్కాగా వివరాల సేకరణ జరగాలి. అప్పుడే అసలు సిసలు లబ్ధిదారులకు న్యాయం జరుగుతుంది.

## వరదలా ఉచిత పథకాలు..

తెలంగాణలో పౌరసరఫరాల శాఖ అప్పుల్లో కూరుకు పోయింది. ఇలా పథకం వృధా అవుతున్నప్పుడు అప్పుల మోయాల్సిన బాధ్యత ఉందా అన్న విషయాన్ని ప్రభుత్వాలు ఆలోచన చేయాలి. పోడీపడి పాలకులు ఉచిత పథకాలను వరదలా పారిస్తున్నారు. ప్రజలు చెమటోడ్చి కడుతున్న పన్ను డబ్బులు పందేరం చేస్తున్నారు. దీంతో రాష్ట్ర ఖజానా ఎప్పుడో ఖాళీ అయ్యింది. ఇప్పుడు అప్పులు.. భూతంలా వెంటాడుతున్నాయి. ఇదేమిటని అడిగితే ..అప్పులు చేయకుంటే అభివృద్ధి ఎలా అని ఎదురుదాడి చేశారు. అప్పులతో ఆస్తులు సృష్టిస్తున్నామని, పేదల కడుపు నింపుతున్నామని ఘనంగా చెప్పుకున్నారు. సబ్సిడీ పథకాలకు ప్రజలను అలవాటు చేసి వారిని నిర్వీర్యులుగా చేయడంలో నేటికీ ప్రభుత్వాలు పోటీ పడుతున్నాయి. ప్రస్తుతం గ్రామాల్లో కూలీలు దొరకడం కష్టంగా మారింది. వ్యవసాయ కూలీల సంగతి చెప్పనక్కర్లేదు. ధరల విషయంలో పల్లెలకు పట్టణాలకు తేడా లేకుండా పోయింది. కూలీనాలీ చేసుకునే వారు కిక్కులేనిదే ఉండడం లేదు. దీంతో సంపాదించిన దాంట్లో అధిక భాగం తాగడానికే తగలేస్తున్నారు.

## ఉపాధి హామీ పథకంపై కేంద్రం ఉదాసీనత..

ఉపాధి హామీ కింద నిర్మాణాత్మక పనులు చేయించాలన్నడిమాండ్‌పై కేంద్రం నిర్ణయాలు తీసుకోవడం లేదు. వ్యవసాయానికి అనుసంధానం చేయాలన్న వినతులను పక్కన పెట్టింది. ఉపాధి హామీ కింద ఏటా వేలాది కోట్లు ఖర్చు చేస్తున్నా.. పనికి తగ్గట్లుగా చేసిన పనులు జరగడం లేదు. దీనిని సమీక్షించాలన్న కనీస పరిజ్ఞానం కూడా ప్రభుత్వానికి కలగడం లేదు. దీంతో గ్రామాల్లో వ్యవసాయ కూలీలు కరువయ్యారు. 140 కోట్ల జనాభా ఉన్న భారత దేశంలో కూలీలు ఎందుకు దొరకడం లేదన్న విషయం ప్రపంచాన్ని సైతం ఆందోళనకు గురి చేస్తోంది. దీన్ని ఎలా అధిగమించాలో ఆలోచన చేయడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఇంకా రూపాయికే కిలో బియ్యం పథకాన్ని కొనసాగించడం సబబుకాదని గుర్తించడం లేదు. రూపాయి బియ్యం తినేవారు ఇప్పుడు రాష్టాల్లో ఎవ్వరూ లేరు. ఈ పథకాన్ని పునః సమీక్షించడం వల్ల వేలకోట్ల రూపాయల వృధాను అడ్డుకోవచ్చు. అయినా సమీక్షించడంలో తెలుగు రాష్టాల ప్రభుత్వాలు సాహసించడం లేదు. రూపాయికి కొత్తి మీర కట్ట కూడా రాని రోజుల్లోఈ పథకం కోసం వేలకోట్లు ప్రజల ధనాన్ని దుబారా చేస్తున్నారు. ఈ బియ్యం పథకం ప్రభుత్వాలకు గుదిబండగా మారినా ఓటు బ్యాంక్ కోసం దీని జోలికి వెళ్లడం లేదు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా ఈ పథకాల జోలికి వెళ్లడం లేదు. ఓట్లతో ముడిపడి ఉన్నా ఈ పథకాన్ని తొలగించాల్సిందే. తెలుగు రాష్టాల ఖజానాపై తీవ్ర ప్రభావం చూపుతున్న కిలో రూపాయి బియ్యాన్ని తక్షణం తొలగించడం ద్వారా ప్రజల సొమ్ముకు రక్షణగా నిలవాలి. బహిరంగ మార్కెట్‌లో కిలో 60 రూపాయలకు బియ్యం అమ్ముతున్నారు. ఇంత వ్యత్యాసంతో బియ్యం అందిస్తున్నా పేదలు ఈ బియ్యాన్ని అమ్ముకోవడం ద్వారా వ్యాపారం చేస్తున్నారు. ఆర్థిక మాంద్యంతో అతలాకుతలం అవుతున్న ప్రస్తుత తరుణంలో ఈ పథకంపై సమీక్షించి అక్రమాలను అరికట్టాలి.

## కొందరికి వరంగా ఉచిత రేషన్ బియ్యం..

కొందరికి ఈ పథకం వరంగా మారింది. బియ్యాన్ని హోటళ్లకు అమ్ముకుంటున్న ఘటనలు కూడా ఉన్నాయి. మరోవైపు కిలో రూపాయికే ఇస్తున్న చౌక బియ్యం అక్రమంగా రాష్టాల సరిహద్దులు దాటుతున్నాయి. పేదలు కడుపునిండా తినాలన్న ఈ పథకం ఇప్పుడు కొందరికి వ్యాపారంగా మారింది. మరికొందరికి ఆదాయ వనరుగా మారింది. అలాగే రీసైక్లింగ్ పేరుతో సన్నబియ్యంగా మార్చి అమ్ముకునే వ్యాపారంగా మారింది. చెక్‌పోస్టులు,తనిఖీ కేంద్రాలు, పోలీసులు ఉన్నా బియ్యం రవాణాను అడ్డుకోలేక పోతున్నారు. ఎవరి స్థాయిలో వారికి మామూళ్లు అందుతుండటంతో వ్యాపారం జోరుగా సాగుతోందన్నది కఠోర సత్యం. ఫలితంగా పేదలపేరుతో సర్కార్ అందచేస్తున్న బియ్యం అక్రమార్కులకు వ్యాపారంగా మారింది. రూపాయికి విలువ లేని సమయంలో కిలో బియ్యాన్ని అందచేసి అక్రమాలకు తావీయకుండా దీనిని ఎప్పుడో తొలగించాల్సింది. రైతు బజార్లను పటిష్టం చేసి అక్కడే అన్ని సరకులను తక్కువ ధరలకు అమ్మితే పేద, మధ్య తరగతి ప్రజలకు మేలు చేసినవారం అవుతాం. అంతేగాని రూపాయికే బియ్యం ఇచ్చి వృధాను ప్రోత్సహించడం ప్రభుత్వాలకు మంచిది కాదు. ఉమ్మడి ఏపీలో సబ్సిడీ బియ్యం ధరను పెంచినందుకు అప్పట్లో సీఎంగా ఉన్న చంద్రబాబుపై విమర్శలు చేశారు. ఆరోజుల్లోనే ఆయన దీనిని ఐదు రూపాయలకు పెంచారు.

## రాష్ట్ర ప్రభుత్వాలపై అదనపు భారం..

జాతీయ భద్రత చట్టం కింద కొంత కేంద్రం సబ్సిడీ బియ్యాన్ని అందిస్తోంది. మిగిలిన లక్షల కార్డులకు పంపిణీ చేస్తున్న బియ్యానికి రాష్ట్ర ప్రభుత్వమే సబ్సిడీ భరించాల్సి వస్తోంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వాలపై అదనపు భారం పడుతోంది. రాత్రి వేళల్లో బియ్యాన్ని గోదాం నుంచి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు తెలుస్తోంది. గోదాంలో నిల్వ ఉంచిన బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు తరలించే బియ్యంలో కలిపే ప్రయత్నాలు నిత్యం జరుగుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. దీనికి స్థానికంగా ఉన్న కొందరు డీలర్ల సహకారం ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. స్థానికంగా ఉన్న కొందరి నేతల కనుసన్నల్లోనే ఇదంతా సాగుతోందన్న ఆరోపణలు ఉన్నాయి. అధికారులు సైతం చూసీచూడనట్లు వ్యవహరించడంతో పట్టపగలే బియ్యాన్నిఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు.

# తెలంగాణ రైతులకు శుభవార్త

## దసరాకు రైతు భరోసా డబ్బులు..!

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర రైతులకు అదిరిపోయే శుభవార్త అందింది. దసరా లోపు రైతు భరోసా నిధులు రిలీజ్ చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సన్నాహాలు.. చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈనెల 20వ తేదీ అంటే రేపు తెలంగాణ రాష్ట్ర కేబినెట్ సమావేశం ఉంది. ఈ సమావేశంలో రైతు భరోసా నిధులపైన ఓ కీలక నిర్ణయం తీసుకోనుంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన రైతు భరోసా నిధులను రిలీజ్ చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఎకరానికి 15వేల రూపాయల చొప్పున ఏడాది మొత్తంలో రైతుల ఖాతాలో జమ చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో చెప్పింది. ఇప్పుడు, ఆ డబ్బులను దసరా లోపు వేయాలని అనుకుంటుంది. ప్రస్తుత లెక్కల ప్రకారం 1. 53 కోట్ల ఎకరాలకు రూ. 11475 కోట్లు ఖర్చు అవుతుందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంచనా వేసింది. ఇక రేపు తెలంగాణ కేబినెట్ సమావేశంలో ఈ డబ్బులు రిపీట్ చేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం.

# వార్డెన్ కు దేహశుద్ధి

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** విద్యార్థినితో అసభ్యంగా ప్రవర్తించిన పాఠశాల వార్డెన్ ను తల్లి తండ్రులు, బంధువులు దేహశుద్ధి చేసి చితక బాదిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గాదే రుక్మా రెడ్డి ప్రైవేటు పాఠశాలలో చోటు చేసుకుంది. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పవలసిన వార్డెన్ అభిరామ్ విద్యార్థినితో అసభ్యంగా ప్రవర్తించాడని విద్యార్థిని తమ తల్లి తండ్రులకు నేరుగా తెలియచేయగా ఆగ్రహంతో పాఠశాలకు తల్లి తండ్రులు బంధువులతో చేరుకొని వార్డెన్ ను చితకబాది దేహశుద్ధి చేశారు. తోటి ఉపాధ్యాయులు వార్డెన్ ను, విద్యార్థిని బంధువులు కొడుతుంటే ఆపీ వార్డెన్ ను అక్కడి నుంచి తరలించి పాఠశాల గదిలో ఉంచారు. గురువు స్థానంలో ఉండి అసభ్యంగా ప్రవర్తించడంపై విద్యార్థిని బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థినిల వసతి గృహంలోకి వార్డెన్ వెళ్లి అసభ్యంగా ప్రవర్తిస్తున్నా పాఠశాల యాజమాన్యం ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ దుశ్చర్యకు పాల్పడ్డ వార్డెన్ విధుల నుంచి తొలగించాలని ఆందోళనకు దిగారు.

# తెలుగు విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథుని పేరు సముచితం

## హైకోర్ట్ న్యాయవాది రాజేంద్ర ప్రకాశ్

**వరంగల్ వాయిస్, పాలకుర్తి :** తెలుగు విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథుని పేరు మాత్రమే సముచితమని తెలంగాణ హైకోర్ట్ సీనియర్ న్యాయవాది కొప్పోలు రాజేంద్ర ప్రకాశ్ అన్నారు . గురువారం పాలకుర్తిలోని సోమనాథుని స్మృతి వనాన్ని సందర్శించిన అనంతరం ఆయన విలేకరులతో ఇష్టాగోష్టిగా ముచ్చటించారు. సోమనాథునికి సాటి రాగల కవి తెలుగు సాహిత్యంలో లేడు.. రాడు అని రాజేంద్ర ప్రకాశ్ అభిప్రాయ పడ్డారు. రాజేంద్ర ప్రకాశ్ కరుణ దంపతులు పాలకుర్తి స్వయంభువ సోమేశ్వర స్వామికి పూజలు చేసిన పిదప పాలకుర్తి, వల్మిడి, బమ్మెరలోని మహాకవుల చారిత్రక విశేషాలను తిలకించారు. వారి వెంట దేవస్థాన పూర్వ ప్రధాన అర్చకుడు దేవగిరి రామన్న, స్టేట్ టీచర్స్ యూనియన్ పూర్వ అధ్యక్షుడు బచ్చు భుజంగ రావు, సోమనాథ కళా పీఠం అధ్యక్షుడు డాక్టర్ రాపోలు సత్యనారాయణ, మేరుగు మధుసూదన్, గూడూరు లెనిన్ ఉన్నారు.

# 21న ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఈ నెల 21న ఉదయం 10 గంటలకు ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి దీప్ దాస్ మున్షి, ఏఐసీసీ కార్యదర్శులు మాజీ ఎంపీ పి.విశ్వనాథన్, ఎమ్మెల్యే పీసీ.విష్ణునాద్ లు హాజరవుతున్నారు. ఈ సమావేశానికి ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, నియోజకవర్గ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలు, రాష్ట్ర చైర్మన్లు, కుడా చైర్మన్, మండల/ బ్లాక్ /డివిజన్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్లు, కౌన్సిలర్స్, జడ్పీటీసీలు, ఎంపీపీలు తప్పక హాజరు కావాలని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## మంత్రి సీతక్కను కలిసిన ఆకునూరి మురళి



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** ప్రజా భవన్ లో మంత్రి సీతక్కను తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి మర్యాదపూర్వకంగా కలిశారు. విద్యా కమిషన్ చైర్మన్ గా నియమితులైన ఆకునూరి మురళికి మంత్రి సీతక్క శాలువా కప్పి అభినందించారు. తెలంగాణలో విద్యా ప్రమాణాలను పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి సీతక్క, ఆకునూరి మురళి చర్చించారు.

## సీపీని మర్యాదపూర్వకంగా కలిసిన క్రైం ఏసీపీ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పోలీస్ కమిషరేట్ క్రైమ్స్ నూతన ఏసీపీగాబాధ్యతలు చేపట్టిన భోజరాజు గురువారం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను మర్యాదపూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు.

## యువ మోర్చా ఆధ్వర్యంలో రక్తదానం



**వరంగల్ వాయిస్, దామెర :** ప్రధాని నరేంద్ర మోదీ 74వ జన్మదినం పురస్కరించుకొని సేవ పక్వాడ కార్యక్రమంలో భాగంగా హనుమకొండ జిల్లా యువ మోర్చా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో బీజేపీ రాష్ట్ర నాయకులు, మాజీ శాసనసభ్యుడు అరూరి రమేష్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి పాల్గొని సర్టిఫికెట్స్ అందజేశారు. హనుమకొండ జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు తీగల భరత్, జిల్లా ప్రధాన కార్యదర్శి దేశిని సదానందం గౌడ్, కొలను సంతోష్ రెడ్డి, ఉపాధ్యక్షులు గురజాల శ్రీరామ్ రెడ్డి, ముత్యాల శ్రీనివాస్, నర్మెట్ట శ్రీనివాస్, మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలోని వార్డుల అభివృద్ధే ప్రధాన లక్ష్యం

### గతంలో కాంగ్రెస్ కార్పొరేటర్లపై చిన్నచూపు
### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గత ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలోని 26డివిజన్ లలో పార్టీల పరంగా అభివృద్ధి చేసిన దాఖలాలు ఉన్నాయని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం 57వ డివిజన్ గాంధీ నగర్ లో రూ. 40లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే నాయిని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ గడిచిన 9నెలలుగా మహానగరంలో ఎటువంటి కబ్జాలు లేవని, రానున్న రోజుల్లో కబ్జాలు జరగకుండా చూస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని డివిజన్లను సమానంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చెపడతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మొన్నటి వర్షాలకు నగరంలో దాదాపు ముంపు లేకుండా ఉన్నప్పటికీ అత్యవసర నిధుల క్రింద గోకుల్ నగర్ జంక్షన్ నుంచి కేయూ రోడ్డు వరకు కోటి రూపాయలు నిధులను మంజూరు చేయడం జరిగిందని, ఈ నిధులతో సైడ్ డ్రైన్ పనులు ప్రారంభం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వ నాయకులు కార్పొరేషన్ లో రూ.5కోట్ల నిధులు ఉంటే రూ.50కోట్లకు కొబ్బరికాయలు కొట్టారని, కాగితాలకే పనులు పరిమితం చేశారాని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. గత పాలకులు పేపర్లకే పనులను పరిమితం చేసిన పరిస్థితి ఉండేనని ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత ప్రభుత్వాన్ని మెప్పించి నిధులు తీసుకువచ్చి నయీంనగర్ బ్రిడ్జ్ నిర్మాణం, కాళోజి కళాక్షేత్ర పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు. రానున్న నాలుగేళ్లలో మరింత అభివృద్ధి చేపడతానని అన్నారు.



### నా పేరు చెప్పే దళారులను నమ్మొద్దు..

నేను ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత చాలా మంది నా పేరు చెప్పి గాని, పార్టీ పేరు చెప్పి కానీ ఎవరైనా మోసాలకు పాల్పడితే వెంటనే నాకు తెలియజేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నల్లా స్వరూప రాణి సుధాకర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా బీజేపీ సభ్యత్వ నమోదు



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** మండలంలోని ప్రతి పోలింగ్ బూత్ లలో సభ్యత్వాలు నమోదు చేయించాలని ఆత్మకూర్ బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని తిరుమలగిరి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ పలువురిని భారతీయ జనతా పార్టీలో సభ్యులుగా చేర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ దేశ హితం కోసం పనిచేసే పార్టీ బీజేపీ అని కొనియాడారు. గతంలో అధికారంలో ఉన్న పార్టీని, ఇప్పుడు అధికారంలో ఉన్న పార్టీని చూస్తున్నామని, రాష్ట్ర అభివృద్ధిని కుంటుపడేలా చేస్తున్నారని, 2047 వరకు భారత్ అభివృద్ధి చెందిన దేశంగా చేయాలని లక్ష్యంతో ప్రధాని మోడీ పని చేస్తున్నారన్నారని అన్నారు. ఎందుకోసం తెలంగాణ కావాలని కోరుకున్నమో అది నెరవేరాలంటే బీజేపీ అధికారంలోకి రావడం అవసరమనన్నారు. ప్రధాన మంత్రి నిర్దేశించిన ప్రణాళికకు అనుగుణంగా దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. స్కాంగ్రేస్ ప్రభుత్వం పట్ల నిరాశతో ఉన్నందున ఉత్సహంగా పార్టీ సభ్యులు అవుతున్నారని పేర్కొన్నారు. బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మండల సభ్యత్వ ప్రముఖ్ ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, మండల ప్రధానకార్యదర్శి సభ్యత్వ సహ ప్రముఖ్ బయ్య పైడి తిరుమలగిరి, బూత్ అధ్యక్షులు పీసాల సాంబయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వంశీకృష్ణ ఐలికి జేసీఐ కమల పత్ర అవార్డు




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హైదరాబాద్ ప్యారడైజ్ వద్ద గల అన్నపూర్ణ కన్వెన్షన్ లో జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ వారు జేసీఐ వీక్ లో భాగంగా నిర్వహించిన గ్రేట్ డే సెలబ్రేషన్స్ లో జేసీఐ వరంగల్ కాకతీయ పూర్వపు అధ్యక్షుడు, నంద్యాల అకాడమీ డైరెక్టర్ జేసీ వంశీకృష్ణ ఐలిని జేసీఐ ఇండియా జాతీయ అధ్యక్షుడు జేఎఫ్ఎస్ రాకేష్ శర్మ, జాతీయ సహాధ్యక్షులు జేఎఫ్ఎస్ రమేష్ దడిగల, జోన్ ప్రెసిడెంట్ గోవింద్ కంకానీల చేతుల మీదుగా జేసీఐ అత్యుత్తమ అవార్డు కమల పత్రని అందజేశారు. విద్యారంగంలో వివిధ విభాగాల్లో తను అందిస్తున్న సేవల్ని గుర్తించి ఈ అవార్డుకి నామినేట్ చేసిన జేసీఐ వరంగల్ కాకతీయ అధ్యక్షుడు జేసీ రాజేందర్ కొలగానికి వంశీకృష్ణ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జేసీ మహేందర్ గుండం, పూర్వపు అధ్యక్షులు జేసీ నార్లపురం రాజు, జేసీ కార్తీక్ సుతారిలు పాల్గొన్నారు.

# తెలంగాణకు వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్
### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు



**వరంగల్ వాయిస్, పరకాల :** తెలంగాణ రాష్ట్రానికి వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. గురువారం పరకాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు అనేకమైన సమస్యలతో తీవ్రమైన ఇబ్బందులు పడుతుంటే ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దగ్గరికి వస్తున్న కూడా ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 8వేల కోట్ల దాకా స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్ లో ఉన్నాయన్నారు. అంతేకాకుండా ఎస్ ఎంహెచ్ కాలేజ్ హాస్టల్స్ విద్యార్థులకు సొంత భవనాలు లేకపోవడంతో అద్దె భవనాల్లో ఉంటూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా హనుమకొండ జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విద్యారంగా సమస్యలపైన దృష్టి పెట్టి రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. లేకుంటే తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్, జిల్లా కమిటీ సభ్యులు మడికొండ ప్రశాంత్, బొజ్జ హేమంత్, బొచ్చు ఈశ్వర్, ప్రవళిక, ప్రేమ్, సందీప్, అనూష, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# పీడీఎస్‌యూ స్వర్ణోత్సవ సభను జయప్రదం చేయండి

## రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.నరసింహారావు




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హైదరాబాద్ లో ఈ నెల 30న ఉస్మానియా యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియంలో జరిగే పీడీఎస్ యూ 50 వసంతాల స్వర్ణోత్సవ సభ, అక్టోబర్ 1న ఆల్ ఇండియా పీడీస్ యూ ఆవిర్భావ సభలకు విద్యార్థిలోకం అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పీడీఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.నరసింహారావు పిలుపునిచ్చారు. గురువారం కాకతీయ యూనివర్సిటీలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్ యూ) ఆధ్వర్యంలో “50 వసంతాల స్వర్ణోత్సవ సభల వాల్ పోస్టర్స్” ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 78 సంవత్సరాల స్వాతంత్ర భారతదేశంలో పేదలకు ఉచిత, నాణ్యమైన, కామన్ విద్యా విధానాన్ని అందించడంలో పూర్తిగా విఫలమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో పాలకులు హైస్కూల్ నుంచి యూనివర్సిటీల స్థాయి వరకు విద్యను ప్రైవేట్, కార్పొరేట్, సామ్రాజ్యవాద పెట్టుబడిదారులకు కట్టబెట్టడం వలన విద్యారంగం నేడు పూర్తిగా వ్యాపారమయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత 50 ఏళ్ల నుంచి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, విద్యార్థుల హక్కుల కోసం ,శాస్త్రీయ విద్య, సమ సమాజ స్థాపన ధ్యేయంగా పీడీఎస్ యూ ఉద్యమించిందని గుర్తు చేశారు. ఈ క్రమంలో మెరికల్లాంటి విద్యార్థి నాయకులైన జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ (జేసీఎస్ ), శ్రీపాద శ్రీహరి, బొమ్మ సాంబయ్య, కోలా శంకర్, చేరాలు, రంగవల్లి, వరహాలు, రమణయ్య, మధుసూదన్ రాజ్, మారోజు వీరన్న లాంటి ఎంతోమంది విద్యార్థి ఉద్యమంలో అమరులయ్యారని గుర్తు చేశారు. హైదరాబాదులో జరిగే 50 వసంతాల స్వర్ణోత్సవ సభలో 50 ఏళ్ల విద్యార్థి ఉద్యమాన్ని సమీక్షించి, విద్యార్థి అమరవీరుల స్ఫూర్తితో, నూతన ఉత్తేజంతో భవిష్యత్ విద్యారంగ సమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున సంఘటితంగా విద్యార్థి ఉద్యమాలను నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ కాకతీయ యూనివర్సిటీ నాయకులు అశోక్, సంగీత, అనూష, స్వాతి, నరేష్, పృధ్వి, అజహార్, రమేష్, వీరేందర్, రాజు, సునీల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

## వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజుకు వినతి



**వరంగల్ వాయిస్, సుబేదారి :** రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ గౌరవ అధ్యక్షుడు బత్తుల రమేష్ గురువారం హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజును మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు సహించం



**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించమని టీపీసీసీ గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా గురువారం వెంకట రమేష్ గౌడ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీపై తన్వీందర్ సింగ్ చేసిన వాఖ్యలు ఆక్షేపనీయమని అన్నారు. రాహుల్ గాంధీ బయటకు వస్తే చంపేస్తామని ఇందిరా గాంధీకి పట్టిన గతే రాహుల్ గాంధీకి పడుతుందని బహిరంగంగా చేసిన వ్యాఖ్యలు తీవ్రమైనవిగా పరిగణించాలన్నారు. హింసను ప్రేరేపించేలా నేరపూరితమైన వ్యాఖ్యలు చేసిన తన్వీందర్ సింగ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఎయిడ్స్ పై ఇంటింటి ప్రచారం



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** హెచ్ఐవీ ఎయిడ్స్ నిర్మూలనకు తీసుకోవలసిన జాగ్రత్తలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలోని సమీకృత సలహా పరీక్ష కేంద్రం ఆధ్వర్యంలో ఐసీటీసీ కౌన్సిలర్ గాదె రమేష్ అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. గురువారం కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఎడపల్లిలో ఆరోగ్య సిబ్బందితో కలిసి హెచ్ఐవీ, ఎయిడ్స్ నివారణ కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించి, కరపత్రాలు పంపిణీ చేశారు. హెచ్ఐవీ, ఎయిడ్స్ సోకకుండా ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఐసీటీసీ కౌన్సిలర్ గాదె రమేష్ సూచించారు. అలాగే ఇంటింటి తిరిగి జ్వర సర్వే నిర్వహించారు. రక్త నమూనాలను సేకరించి, పరీక్షలు నిర్వహించారు. డ్రై డేను కొనసాగించారు. ఎడపెల్లిలో నిర్వహించిన ఆరోగ్య శిబిరంలో గర్భిణీలకు, బాలింతలకు, ప్రజలకు మందు గుళికలను అందజేశారు. ఈ కార్యక్రమాలలో ఐసీటీసీ కౌన్సిలర్ గాదె రమేష్, హెల్త్ అసిస్టెంట్ అడప రాజా రమణయ్య, ఏఎన్ఎమ్ లు హేమలత, వెంకటమ్మ, ఆశ కార్యకర్తలు రుద్ర, మల్లీశ్వరి, హేమలతలు పాల్గొన్నారు.

# వేముల కనకయ్యకు ఘన నివాళి



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నగరంలోని 19వ డివిజన్ కాశిబుగ్గకు చెందిన వేముల నాగరాజు తండ్రి వేముల కనకయ్య భౌతిక కాయానికి గురువారం 20వ డివిజన్ కార్పొరేటర్ పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్, బీజేపీ నాయకులు కుసుమ సతీష్, సముద్రాల పరమేశ్వర్, ధూపం సంపత్, నాయకులు, భద్రకాళీ పరపతి సంఘం అధ్యక్షుడు బాంబుల కుమార్, గోరంట్ల మనోహర, లక్ష్మీ గణపతి పరపతి సంఘం అధ్యక్షుడు వంగరి రాంప్రసాద్, మాటేటి విద్యాసాగర్, సాంబార్ ప్రభాకర్, గుత్తికొండ నవీన్, ఎరుకల రఘునాథ్ రెడ్డి, కందగట్ల రాజు, ముల్క సురేష్, బండారి శ్రీనివాస్, మార్త ఆంజనేయులు, తోట బాలరాజు, క్యాతం రంజిత్ కుమార్, చిలివేరి పవన్ కుమార్, రామ రమేష్, దాసరి శ్రీనివాస్, మామిడాల సతీష్ కట్టర్, అల్లి అజయ్ బాబు, ఓం ప్రకాష్, కొలారియా, ముచ్చర్ల ప్రభాకర్, దుస్స కృష్ణ, బండారి రాజేశ్వరరావు, చిందం శెట్టి కృష్ణ, గాజుల రాజేష్, జూలూరి నాగరాజ్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# నష్ట పరిహారం అందించాలి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలతో పంటలు ధ్వంసమై, ఆస్తి నష్టంతో సర్వం కోల్పోయిన నెల్లికుదురు మండలం రావిరాల గ్రామ వరద బాధితులు తమకు నష్ట పరిహారం చెల్లించి, ఉపాధి కల్పించాలంటూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. ప్రభుత్వం ఆదుకోవాలంటూ నినాదాలు చేశారు.
ఈ సందర్భంగా బాధిత మహిళ చిక్క స్వరూప మాట్లాడుతూ భారీ వర్షాలు వరదలతో గ్రామ చెరువులు తెగి గ్రామస్థులం సర్వం కోల్పోవడమే గాకుండా ఉపాధి లేక బతుకు బారమైందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులకు స్వచ్ఛంద సంస్థలు నిత్యావసర సరుకులు అందించాయని కానీ, ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఏ పరిహారం అందలేదని వాపోయారు. గ్రామంలో పంట నష్టం...ఆస్తి నష్టాన్ని అధికారులు అంచనా వేశారు. కానీ నష్ట పరిహారం అందించలేదని, వెంటనే నష్ట పరిహారం అందించి ఉపాధి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# ప్రజల నుంచి కొండా మురళీ వినతుల స్వీకరణ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని రాంనగర్ లో కొండా దంపతుల క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ప్రజల నుంచి విజ్ఞప్తులను, వినతులను స్వీకరిస్తు ప్రజా సంక్షేమం శ్రేయస్సే పరమావధిగా ప్రజల సమస్యలను సావధానంగా వింటూ కొండా మురళి సంబంధిత శాఖల అధికారులతో అప్పటికప్పుడే ఫోన్ లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. దీర్ఘకాలంగా వేచి చూస్తున్న తమ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడంతో ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలకు అన్నివేళలా కొండా దంపతులు అందుబాటులో ఉంటారని సమస్యలున్నా ప్రజలు ఎలాంటి పైరవీలు చేయకుండా నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చునని కార్యకర్తలకు, నాయకులకు ఏ ఆపద వచ్చిన కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు ప్రజలకు స్పష్టం చేశారు.

# 21లోపు అభ్యంతరాలు తెలపండి



**వరంగల్ వాయిస్, నడికూడ :** గ్రామపంచాయతీ ఓటర్ జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 21 లోపు తెలపాలని నడికూడ ఎంపీడీవో సీహెచ్ శ్రీనివాస్ కోరారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కుటుంబ సభ్యులందరూ ఒకే వార్డులో ఉండేలా ఓటర్ జాబితా రూపొందించామని ఎంపీడీవో తెలిపారు. ఓటర్ జాబితాలో పేరు లేనివారు గ్రామంలోని బూత్ లెవెల్ ఆఫీసర్ కు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఓటర్ జాబితాను గ్రామ పంచాయతీలో జిరాక్స్ రుసుం చెల్లించి తీసుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో మండల పంచాయతీ అధికారి చేతన్ రెడ్డి, బీజేపీ నుంచి జి.రాజిరెడ్డి, కోటేశ్వర్, దివాకర్ కాంగ్రెస్ నుంచి కే మల్హల్ రావు, గడాల రమేష్, రావుల సురేష్, వెంకటేష్, బీఆర్ఎస్ నుంచి దురిశెట్టి చంద్రమౌళి, ధర్మ సమాజ్ పార్టీ నుంచి ఎం ప్రవీణ్ పాల్గొన్నారు.

# క్రీడాకారులు తమ ధృవీకరణ పత్రాల సమాచారం ఇవ్వాలి



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** జిల్లా స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో రాణిస్తున్న క్రీడాకారులకు తెలంగాణ క్రీడా పాలసీ ద్వారా సహకారం అందించేందుకు సమాచారం సేకరిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి చిర్ర రఘు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2019 నుంచి ఇప్పటి వరకు క్రీడాపోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు తమ వివరాలను పొందుపరిచి, క్రీడల సర్టిఫికెట్ కు రెండు పాస్ ఫొటోలను జతచేసి ఈనెల 23లోగా జిల్లా యువజన, క్రీడల శాఖ కార్యాలయం రూం నెంబర్. F-25/ఏ, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో అందజేయాలని కోరారు.

## ప్రవేట్ హాస్పిటల్స్‌లో ఆకస్మిక తనిఖీ



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పట్టణంలోని ఆసుపత్రులలో మాతా శిశు సంక్షేమ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం ఆకస్మిక తనిఖీ లు నిర్వహించారు. ఆసుపత్రికి వచ్చిన వారి వివరాలు, స్కానింగ్ నిర్వహించిన వారి వివరాలు, పూర్తి ఇంటి పేరు, ఇంటి నెంబర్, చిరునామా, ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. అలాగే ప్రైవేట్ ఆసుపత్రుల వారు అందించే సేవలకు తీసుకునే రుసుమును ధరల పట్టికరూపంలో అందరికీ కనిపించే విధంగా ఆసుపత్రి ఆవరణలో ప్రదర్శించాలని ఆదేశించారు. 16 ఫామ్ %-%ఎఫ్ రికార్డులు సక్రమంగా ఉండాలని, ప్రతి నెల 5 లోపు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయానికి ఖచ్చితంగా పంపించాలని ఆయన పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితిలో లింగ నిర్ధారణ చేయకూడదని, ఎంటీపీ నియామకాలకు వ్యతిరేకంగా అబార్షన్ లు చేయకూడదని, అలాగే సాధారణ ప్రసవాల రేటు పెంచాలని ఆయన అన్నారు. ఆసుపత్రులలో పిల్లల మరణాలు, మాతృ మరణాలు సంభవించినట్లైతే వివరాలను కార్యాలయంలో అందించాలన్నారు. ఆసుపత్రికి వచ్చిన వారికి సాదారణ ప్రసవం గూర్చి ముందు నుండే సలహాలు, కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారి డాక్టర్ సారంగం, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్ ప్రసాద్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## చింతకుంట్ల నరేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో ఎంపీ కడియం కావ్య



**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి 70వ పుట్టినరోజు వేడుకలకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య నజీర్ దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డికి పుష్ప గుచ్ఛం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా పురస్కారాలు

**వరంగల్ వాయిస్, ములుగు :** జిల్లా సంక్షేమ అధికారిణి, మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, ములుగు జిల్లా ఆదేశాల మేరకు, ములుగు జిల్లాలోని విశిష్ట సేవలందిస్తున్న వయోవృద్ధులు, సంస్థలకు అక్టోబర్ 1న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా పురస్కారాలను అందజేస్తున్నట్లు రాష్ట్ర వయోవృద్ధుల సంక్షేమ శాఖ సంచాలకులు గురువారం తెలిపారు. కాబట్టి, జిల్లాలోని అర్హులైన వయోవృద్ధులు ఈ నెల 25 సాయంత్రం 5.00 లోపు హైదరాబాద్ మలక్ పేటలోని నల్గొండ క్రాస్ రోడ్డు బస్ స్టాప్ ప్రక్కన ఉన్న దివ్యాంగుల సంక్షేమ భవనంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అప్లికేషన్ ఫారం, పురస్కారాల కేటగిరీల కోసం అర్హత, ఇతర వివరాలకై www.wdsc.telangana.gov.in డిపార్ట్మెంట్ వెబ్ సైట్ చూడాలని జిల్లా సంక్షేమాధికారిణి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

## చేతన్ శౌర్యకు బ్రౌన్జ్ మెడల్

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఈ నెల 14 నుంచి 19 వరకు వెస్ట్ బెంగాల్ కోలకత్తాలో జరిగిన ఆల్ ఇండియా సబ్ జూనియర్ (అండర్-13) బాడ్మింటన్ ర్యాంకింగ్ టోర్నమెంట్ లో వరంగల్ జిల్లా జీడబ్ల్యూఎంసీ ఇండోర్ స్టేడియం బాడ్మింటన్ ప్లేయర్ సామల శ్రీ చేతన్ శౌర్య బాయ్స్ డబల్స్ లో బ్రౌన్జ్ మెడల్ సాధించాడు. బాయ్స్ సింగిల్స్ లో క్యాటర్ ఫైనల్స్ ఆడాడు . ఈ క్రీడాకారుడు బాడ్మింటన్ కోచ్ మాడిశెట్టి శ్రీధర్ దగ్గర శిక్షణ పొందుతున్నాడు. క్రీడాకారుడిని డబ్ల్యూ డీబీఏ సెక్రటరీ పింగిలి రమేష్ రెడ్డి, జీడబ్ల్యూఎంసీ స్పోర్ట్స్ డైరెక్టర్ శంకర్ లింగం, బాడ్మింటన్ కోచ్ శ్రీధర్, పాఠశాల ప్రిన్సిపాల్ గూడెపు రమేష్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.




# ఘనంగా ఆకారపు నరసింగం గుప్తా వర్ధంతి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** శ్రీ విశ్వేశ్వర సంస్కృతాంధ్ర డిగ్రీ, పీజీ కళాశాల వ్యవస్థాపకుడు ఆకారపు నరసింగం గుప్తా 73వ వర్ధంతి కార్యక్రమం కళాశాల సెమినార్ హాల్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యక్షుడు ఆకారపు హరీష్ కుమార్ గుప్తా, ఆచార్య వల్లూరి రామచంద్రం కాకతీయ విశ్వవిద్యాలయం, కళాశాల పాలకవర్గ సభ్యులు డాక్టర్ బండారు ఉమామహేశ్వర రావు, కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ సోనబోయిన సతీష్ విచ్చేసి ఆకారపు నరసింగం గుప్తా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. తదనంతరం ముఖ్యఅతిథి ఆచార్య వల్లూరి రామచంద్రం మాట్లాడుతూ శ్రీ విశ్వేశ్వర సంస్కృతాంధ్ర కళాశాల ఏర్పాటు చేయడానికి ఆకారపు నరసింగం గుప్తా ఎంతో కృషి చేశారన్నారు. కోట్లు విలువల చేసే స్థలాన్ని కళాశాలకు దానం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇక్కడ ఎంతోమంది పేద విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదువుకొని ఉన్నతమైనటువంటి స్థానాలలో ఉన్నారని గుర్తు చేశారు. నేను ఈ కళాశాలను మొదటిసారిగా 1991 వ సంవత్సరంలో చూడడం జరిగింది. అప్పుడు కేవలం బాలికలు మాత్రమే ఉండేవారని, తరువాత కో ఎడ్యుకేషన్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇక్కడ ఉన్నటువంటి విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి ఉన్నతమైన స్థానాలకు వెళ్లాలని, విద్యార్థులందరూ మంచి క్రమశిక్షణతో ఉండాలని, అధ్యాపకులు చెప్పే విషయాలను శ్రద్ధగా నేర్చుకోవాలని సూచించారు. తను కూడా ఎంతో కష్టపడి విద్యను అభ్యసించానని, మూడు పీహెచ్ డీలు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఇక్కడ ఉన్నటువంటి అధ్యాపకులందరూ అనుభవం కలిగిన అధ్యాపకులేనని, వారు విద్యనే కాకుండా జీవితపు పాఠాలు కూడా నేర్పిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మేకల లింగమూర్తి, పరాశరం జయకృష్ణ, శ్రీధర్ల కుమార్, శెట్టి దేవరాజు, యెగ్గడి సుస్మిత, కళాశాల సిబ్బంది రవీందర్, రాజు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కర్కపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం

### ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్



**వరంగల్ వాయిస్, గణపురం :** భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం కర్కపల్లి గ్రామంలో గురువారం ప్రతిమ రిలీఫ్ హాస్పిటల్, అమృత వర్షిణి ఫౌండేషన్-భూపాలపల్లి వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రజల ఆరోగ్యం కోసం ఉచిత హెల్త్ క్యాంప్ లు నిర్వహించడం అభినందనీయమన్నారు. పేదలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. సామాజికవేత్తలు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు ముందుకొచ్చి పేదలకు మరిన్ని సేవా కార్యక్రమాలు అందించాలని ఎమ్మెల్యే సూచించారు.

## 42వ డివిజన్‌లో సభ్యత్వ నమోదు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని రంగశాయిపేట 42వ డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి అర్జున్ భక్కీ రంజిత్ ఆధ్వర్యంలో నిర్వహించిన విశేష్ సంపర్క్ అభియాన్ లో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 42వ డివిజన్ లో పర్యటించి భారతీయ జనతా పార్టీ సభ్యత్వాన్ని బీజేపీ రాష్ట్ర నాయకుడు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ప్రదీప్ రావు ఆధ్వర్యంలో తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో బూత్ అధక్షులు చాపల నాగరాజు, అరె కార్తీక్, షేర్ల అనిల్, దుబ్యాల అశోక్, దూడ పరమేష్, బోయిని రాజు, దారబోయిన అనిల్, ఇమ్మడిశెట్టి కిషన్, రాధా కిష్ణ, గోపి, సురేష్, శివ, మహిళా నాయకురాలు కత్తి సోని, రమాదేవి, వాణి, పార్వతి, సంధ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈగ వెంకటేశ్వర్ల జన్మదిన వేడుకలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** టీపీయూఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఈగ వెంకటేశర్లు జన్మదిన వేడుకలు వరంగల్ ఉమ్మడిజిల్లాతో పాటు పెద్దపల్లి, హైదరాబాద్, తెలంగాణలోని పలు జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం 8 గంటలకు గూగుల్ మీట్ ద్వారా టీపీయూఎస్ ఆప్ (ఆల్ ఇన్ వన్ ఆప్) పుట్టినరోజు జరుపుకుంటున్న టీపీయూఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. వరంగల్ జిల్లాలోని టీజీఓ, టీఎన్జీవో సంఘాల నాయకులు ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పాలకుర్తి మండలం బసంత్ నగర్ స్టాఫ్ కాలనీలోని జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడు తాటిపాముల రమేష్ నివాసంలో కలిసి ఈగుగూల్ మీట్ లో పాల్గొనడమే కాక, మన ప్రియతమ నాయకులు, రాష్ట్ర అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు పుట్టినరోజు వేడుక, కేకు కటింగు చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొలిపాక సారయ్య, ఉపాధ్యక్షులు తాటిపాముల రమేశ్, సహాయకార్యదర్శి వేముల సతీష్ కుమార్, కార్యవర్గ సభ్యులు బండి శ్రీనివాస్, ప్రాథమిక సభ్యులు తాటిపాముల తిరుపతి, బూర్ల లక్ష్మణ్, తాటిపాముల కిషన్, చింతకింది రమేష్, బూర్ల సందీప్, బూర్ల వెంకటేశ్, బూర్ల రాము, తదితరులు పాల్గొన్నారు. అలాగే, చిల్డ్రన్ పార్కు యోగా ప్రిన్సిపాల్ ఇందిర ఆధ్వర్యంలో ఈగ వెంకటేశ్వర్లను యోగా సాధకులు శాలువాతో సత్కరించి, పూల మొక్క అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.



## పెద్దాయనే కావాలి.. పెద్దాయనే రావాలి

### ముల్కలపల్లి గ్రామస్థుల మనోగతం



**వరంగల్ వాయిస్, మొగుళ్ల పల్లి :** పెద్దాయనే కావాలి..పెద్దాయనే రావాలి..యువతకు ఆయనే ప్రేరణ..రైతులకు ఆయనే స్ఫూర్తి.. గ్రామాభివృద్ధిలో ఆయన సేవలు ఎంతో కీలకమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ముల్కలపల్లి గ్రామ ప్రజలు వారి మనోగతాన్ని వెల్లడించారు. సర్పంచుల ఫోరం మొగుళ్లపల్లి మండల మాజీ అధ్యక్షుడు, ముల్కలపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ చదువు అన్నారెడ్డి ముల్కలపల్లి గ్రామాభివృద్ధి కోసం, గ్రామ ప్రజల కోసం ఆయన చేస్తున్న సేవలను ఈ సందర్భంగా వారు కొనియాడుతున్నారు. గ్రామంలో పచ్చదనం పరిడవిల్లేలా రోడ్లకిరువైపులా చెట్లను నాటించడం, రైతుల సౌకర్యార్థం రైతు వేదిక భవనాన్ని నిర్మించడం, అన్ని హంగులతో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ఏర్పాటు చేయడం, గ్రామంలోని ప్రతి వాడకు సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడం, సేగ్రిగేషన్ షెడ్డు, స్మశాన వాటిక, పల్లె ప్రకృతి వనాలను నిర్మించడంలాంటి ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం, వీధిలైట్లను ఏర్పాటు చేసి గ్రామంలో కాంతులు విరజిమ్మేలా కృషి చేస్తూ..గ్రామంలోని ప్రజలకు ఎవరికి ఏ ఆపదొచ్చినా నేనున్నానంటూ అపన్న హస్తం అందించి..ఆర్థిక సహాయాలు అందించే..గొప్ప మనసున్న మహారాజు చదువు అన్నారెడ్డి అని, నిస్వార్థ సేవకుడు..ముల్కలపల్లి గ్రామాభివృద్ధి ప్రదాత ముల్కలపల్లి గ్రామ పెద్దాయనగా పేరుగాంచిన చదువు అన్నారెడ్డినే కావాలి..చదువు అన్నారెడ్డినే రావాలి అంటూ ప్రజలు ముక్తకంఠంతో నినదిస్తున్నారు.

# తల్లిదండ్రులు పిల్లలతో స్నేహపూర్వకంగా ఉండాలి

## బాలలపై ఆన్‌లైన్ వేధింపులపై వర్క్ షాపు



**వరంగల్ వాయిస్, శివనగర్ :** బాలలపై ఆన్ లైన్ విధానంలో జరుగుతున్న లైంగిక దాడులను గుర్తించడం, నిరోధించడం తల్లిదండ్రుల పాత్ర అని వరంగల్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ కె.వసుధ అన్నారు. వరంగల్ శివనగర్ డాన్ బాస్కో సమావేశ హాల్ లో గురువారం డాన్ బాస్కో ఫౌండర్ ఫాదర్ కోసి అధ్యక్షతన చిల్డ్రన్స్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆన్ లైన్ లో బాలలపై లైంగిక దాడులను నిరోధించడం, గుర్తించడం, నమోదు చేయడం అనే అంశంపైన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, వివిధ ప్రభుత్వ శాఖల సంస్థలకు, ఎన్జీవో ప్రతినిధులకు వర్క్ షాపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వసుధ హాజరై మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఆన్ లైన్ లో పిల్లలు అత్యధికంగా వేధింపులకు గురవుతున్నారని, సోషల్ మీడియా వాడడం, సరైన అవగాహన లేకపోవడం వలన పిల్లలు ముఖ్యంగా లైంగిక వేధింపులకు గురవుతున్నారని తెలిపారు. ఇది తెలిసిన తల్లిదండ్రులకు చెప్పుకొని పరిస్థితుల్లో కొంతమంది పిల్లలు ఇల్లు వదిలి పారిపోయిన సంఘటనలు కూడా జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి, పిల్లలు ఇంటర్నెట్ వాడుతున్న విధానాన్ని తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, పిల్లలు ఎవరైనా ఆన్ లైన్ లో వేధింపులకు గానీ, లైంగిక దాడులకు గానీ గురయ్యే అవకాశాలు ఉన్నట్టయితే అది గమనించి నిరోధించే అవకాశాన్ని తల్లిదండ్రులు చూడాలని సూచించారు. అందుకు తల్లిదండ్రులు పిల్లలతో స్నేహపూర్వకంగా ఉండాలన్నారు. ఒకవేళ పిల్లలు ఆన్ లైన్ విధానంలో లైంగిక దాడులకు గురవుతున్నారని తెలిస్తే చైల్డ్ లైన్ 1098 గానీ, జాతీయ టోల్ ఫ్రీ నెంబర్ 1930 గానీ, వన్ డబుల్ జీరో గాని సమాచారం అందించాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో తల్లిదండ్రులు పిల్లల పెంపకంలో ఆన్ లైన్ లో జరుగుతున్న వేధింపుల గురించి ఎప్పటికప్పుడు అవగాహన కల్పించుకోవాలన్నారు. అంతేకాక ఆన్ లైన్ లో వేధింపులకు పిల్లలు గురైనట్టయితే 100 పోలీస్ గానీ ,చైల్డ్ లైన్ 1098 గానీ, 1930 నెంబర్ గానీ కాల్ చేసి సమాచారం అందించినట్టయితే వేధింపులకు గురి చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఎవరైనా పిల్లల అభ్యంతరకరమైన చిత్రాలను ఆన్ లైన్ మాధ్యమం ద్వారా ప్రచారం చేసిన, ఎవరికైనా షేర్ చేసిన చట్ట చట్టరీత్యా చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ, వరంగల్ జిల్లా బాలల సంరక్షణ విభాగం జిల్లా అధికారి దొమ్మటి రాజు, హెచ్ టీయూ ఎస్ఐ భాగ్యలక్ష్మి, ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ కోఆర్డినేటర్లు భక్తుల కరుణ, ఎర్ర శ్రీకాంత్, డాన్ బాస్కో అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.సంతోష్ కుమార్, హనుమకొండ సీడబ్ల్యూ సీ మెంబర్ డాక్టర్ పరీక్ష సుధాకర్, చైల్డ్ లైన్ సూపర్ వైజర్ కల్పన, షేర్ ఎన్జీవో ప్రతినిధులు ఇక్బాల్ పాషా, జగన్, ఎఫ్ఎం ఫీల్డ్ కోఆర్డినేటర్ ఇసంపల్లి సుదర్శన్, తదితరులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి 60 మంది తల్లిదండ్రులు, యూత్ అంబాసిడర్స్, టీచర్లు, ఎన్జీవో ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆదర్శ కాలనీలో స్వచ్ఛతా హి సేవా




**వరంగల్ వాయిస్, నయీంనగర్ :** దేశంలో స్వచ్ఛత సాధించుటకు అక్టోబర్ 2 వరకు జరుగుతున్న కార్యక్రమాలలో భాగంగా గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 53వ డివిజన్ లోని ఆదర్శ కాలనీలో గురువారం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం జరిగింది. పరిసరాల పరిశుభ్రతతో రోగాల వ్యాప్తిని అరికట్టడం సాధ్యమవుతుందని, ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. అన్ని వర్గాలను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేసి విజయవంతం చేయడానికి వరంగల్ మున్సిపాలిటీ కృషి చేస్తుంది. దీనిలో భాగంగా పరిశుభ్రత విషయంలో ఆదర్శ కాలనీవాసులను చైతన్యం చేయడానికి అవగాహన కార్యక్రమం చేపట్టి కాలనీలో ర్యాలీ నిర్వహించి కాలనీ ప్రజలను చైతన్యపరచడం జరిగింది. తదనంతరం స్వచ్ఛత మీద కాలనీవాసులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మున్సిపాలిటీ జవాన్లు దామెర శ్రీనివాస్, అనిల్, శాంతి, పారిశుద్ధ్య సిబ్బంది రమేష్, సుధాకర్, సులోచన, భాగ్య, ఆదర్శ కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తూడి విద్యాసాగర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల వేణు, సభ్యులు ఏనుగుల రాంరెడ్డి, కాసగాని కుమారస్వామి, తీగల చంద్రమౌళి, పున్నమం శ్రీను, గునిశెట్టి జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కిశోర బాలికలు బలమైన ఆహారం తీసుకోవాలి




**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** రక్తహీనత సమస్య రాకుండా ఉండేందుకు కిశోర బాలికలు బలమైన ఆహారం తీసుకోవాలని సీడీపీఓ లక్ష్మి సూచించారు. గురువారం డోర్నకల్ సెక్టర్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో కిషోర్ బాలికలు పౌష్టికాహారం తీసుకోవాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిషోర్ బాలికలకు రక్తహీనత లేకుండా చూసుకోవాలన్నారు. అంతే కాకుండా ప్రతినెలలో జరిగే రుతుక్రమంపై అపోహలు ఉండకూడదన్నారు. రక్తహీనత లేకుండా పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. బాల్యవివాహాలపై విద్యార్థినిలు అప్రమత్తంగా ఉండాలని 18 ఏళ్లు నిండిన తర్వాతనే వివాహాలు చేయాలన్నారు. బాల్యవివాహాలు చేస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిషోర్ బాలికలు, అంగన్‌వాడీ సూపర్ వైజర్లు ఠాకూర్ రేఖ బాయి, సంపూర్ణ, సఖీ ప్రతినిధి ఉమ మహేశ్వరీ, చైల్డ్ లైన్ ప్రతినిధి అరుణ, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### షేక్ భాషు మియా, గన్నారపు రమేష్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ రాష్ట్ర ఆటో, ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ వరంగల్ జిల్లా ప్రథమ మహాసభ గుండె బద్రి అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సీపీఐ పార్టీ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ భాషుమియా, ఏఐటీయూసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ మహాసభలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 22, 23 తేదీల్లో జరుగు తెలంగాణ రాష్ట్ర ఆటో,క్యాబ్ ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర మూడవ మహాసభలు కొత్తగూడెంలో జరుగుతాయని, వరంగల్ జిల్లాలోని రవాణా రంగా కార్మికులైన ఆటో, ట్రాలీ డ్రైవర్ సోదరులు పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ వరంగల్ జిల్లాసహాయ కార్యదర్శి షేక్ బాసు మియా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ కోరారు. ఈ రాష్ట్ర మహాసభలకు సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు తోపాటు రాష్ట్ర నాయకులు హాజరవుతారని తెలిపారు. మహాసభలో నూతన కమిటీని 21 మందితో ఎన్నిక చేయడం జరిగింది. జిల్లా గౌరవాధ్యక్షుడిగా గన్నారపు రమేష్, సలహాదారులుగా కందిక చెన్న కేశవులు, జిల్లా అధ్యక్షుడిగా ఎండీ అక్బర్ పాషా, ఉపాధ్యక్షుడిగా జన్ను రాజు, దుండగుల అశోక్, వద్యాల రంజిత్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా గుండె బద్రి, సహాయ కార్యదర్శిగా నల్ల తీగల కుమార్, పరికిరాల రమేష్, కోశాధికారిగా కంకణాల రవి, కార్యవర్గ సభ్యులుగా ఎండీ బుడన్ పాషా, బల్ల సందీప్, ఎస్.కె అబ్దుల్ రషీద్, రత్నాకర్, కమిటీసభ్యులుగా మాతంగి సురేష్, దాసరి రాములు, నందిపాటి వీరబ్రహ్మం, నూతన కమిటీగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందిక చెన్నకేశవులు, జిల్లా సహాయ కార్యదర్శులు దామెర కృష్ణ, తాళ్లపల్లి జాన్ పాల్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ యాకూబ్, ఎండీ కాసీం, ఆటో డ్రైవర్స్ చిరంజీవి, కుమార్, కర్ణాకర్, ఇసాక్, రాజు, రంజిత్, మల్లేష్ పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ పోరాట ఫలితమే వేతనాల పెంపు



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** బస్తీ దవాఖాన సపోర్టింగ్ స్టాఫ్ కు జీవో నెంబర్ 60 ప్రకారం రూ.15,600లకు జీతం పెంచడాన్ని ఏఐటీయూసీ హర్షిస్తుందని ఆ సంఘం నేతలు అన్నారు. బస్తీ దావఖానాల్లో గత అనేక సంవత్సరాలుగా దాదాపు 200 మంది సపోర్టింగ్ స్టాఫ్ తన విధుల్ని నిర్వహిస్తున్నారని, వారికి అనేక సంవత్సరాలుగా అతి తక్కువ జీతాలు రూ. 9500 మాత్రమే చెల్లిస్తున్నారని తెలిపారు. వారికి ఔట్ సోర్సింగ్ జీవో ప్రకారం రూ. 15,600 చెల్లించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అనేక విజ్ఞప్తిలు, పోరాటాలు చేసిన ఫలితంగా వారికి జీవో నెంబర్ 60 కిందికి తీసుకురావడం సంతోషకరమని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి, ఎన్ హెచ్ ఎం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.నరసింహ , ఎన్ హెచ్ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ ఆర్వి. కర్ణన్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కేయూ దూరవిద్య సూపరింటెంట్ సదాశివునికి నివాళి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రంలో సూపరిండెంట్ గా విధులు నిర్వహిస్తున్న సదాశివుడు మంగళవారం మరణించారు. తన పార్థీవ దేహానికి దూరవిద్య కేంద్రం సంచాలకుడు ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం గురువారం పూలమాల వేసినివాళి అర్పించి అనంతరం సదాశివుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## విశ్రాంత పోలీస్ అధికారుల సంక్షేమ సంఘం కమిటీ ఎన్నిక



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ రాష్ట్ర విశ్రాంత పోలీస్ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక గురువారం హనుమకొండలోని జిల్లా కార్యాలయంలో జరిగిందని రాష్ట్ర అధ్యక్షుడు ఏ.శ్రీనివాసరావు తెలిపారు. వైస్ ప్రెసిడెంట్ గా రాధారపు సంజీవ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పులి వీరారెడ్డి, రాష్ట్ర ఈసీ మెంబర్ గా కోట రమణా రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ సంక్షేమం కోసం పాటుపడాలని తీర్మానించినట్లు పేర్కొన్నారు.

## జర్నలిస్ట్ హౌసింగ్ డెవలప్ మెంట్ కమిటీ ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్‌గా అపరాతి నాంపల్లి యాదవ్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** మీడియా అకాడమీ ఫెడరేషన్ అనుబంధ జర్నలిస్ట్ హౌసింగ్ డెవలప్ మెంట్ కమిటీ ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ గా అపరాతి నాంపల్లిని మీడియా అకాడమీ ఫెడరేషన్ జాతీయ కమిటీ చైర్మన్ ఈసంపెల్లి వేణు గురువారం ప్రకటించారు. హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం లింగమడుగుపల్లె గ్రామానికి చెందిన అపరాతి నాంపల్లి యాదవ్ రెండు దశాబ్దాలకు పైగా వివిధ జర్నలిస్ట్ యూనియన్ సంఘాలలో కొనసాగుతున్నారు. వివిధ పత్రికలలో పనిచేస్తున్న, తనను కన్వీనర్ గా నియమించడం పట్ల మీడియా అకాడమీ ఫెడరేషన్ జాతీయ చైర్మన్ ఈసంపేల్లి వేణు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ బింగి సుధాకర్, తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జన్ను ప్రమీలతో పాటు, ఇతర యూనియన్ పెద్దలకు అపరాతి నాంపల్లి యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అపరాతి నాంపల్లి మాట్లాడుతూ, జర్నలిస్టులందరినీ, కలుపుకుని సంఘం అప్పగించిన బాధ్యతలను నిర్వహిస్తానని జర్నలిస్ట్ హౌసింగ్ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు.

వరంగల్ వాయిస్ సినిమా
గురువారం 19 సెప్టెంబర్ 2024
7

# అసలు విషయం ఇదే..

## ఆలోచించి దేవర టైటిల్ ఖరారు చేశాం

ఎన్టీఆర్ నటించిన తాజా చిత్రం 'దేవర' కొరటాల శివ దర్శకుడు. సెప్టెంబర్ 27న ఇది ప్రేక్షకుల ముందుకురానుంది. ఈనేపథ్యంలో ఇటీవల జరిగిన ఓ ప్రెస్‌మీట్‌లో తన చిత్రానికి సంబంధించిన పలు విశేషాలను తారక్ పంచుకున్నారు. సినిమా విడుదల దగ్గరవుతున్న తరుణంలో టెన్షన్‌గా ఉందన్నారు. సినిమాపై నమ్మకంగా ఉన్నానని.. టీమ్ అంతా ఎంతో కష్టపడి వర్క్ చేశామని తెలిపారు. అనిరుధ్ మ్యూజిక్‌ను మెచ్చుకుంటూ.. తన సంగీతంతో అనిరుధ్ అదరగొడుతున్నారు. ప్రస్తుతం ఆయన శకం నడుస్తోంది. జైలర్, విక్రమ్, మాస్టర్ చిత్రాలకు ఆయన అద్భుతమైన మ్యూజిక్ అందించాడు.. 'ఆర్ఆర్ఆర్' మాదిరిగా, దేశవ్యాప్తంగా ప్రేక్షకులకు చేరువయ్యే టైటిల్ పెట్టాలనుకున్నామని.. ఆ విధంగా 'దేవర' ఫైనల్ చేశామని చెప్పారు. 'దేవర' అంటే దేవుడు అని అర్థం అన్నారు. హీరోయిన్‌గా జాన్వీకపూర్ ను తొలుత అనుకోలేదన్నారు. కథ రాస్తున్నప్పుడు కథానాయికగా ఎవరిని ఎంచుకోవాలనే విషయంలో మాకు ఎలాంటి ఆలోచన లేదు. అలాంటి సమయంలో కరణ్ జోహార్ ఒకసారి కాల్ చేసి.. 'జాన్వీ మంచి నటి. ఆమెను మన సినిమాలో తీసుకుంటే బాగుంటుందని చెప్పారు. ఆమె యాక్టింగ్‌తో షాక్‌కు గురి చేశారని ఆయన తెలిపారు. ఎన్టీఆర్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నారు. సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడిగా కనిపించనున్నారు. 'దేవర' రెండు భాగాల్లో విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు సినీప్రియులను ఆకట్టుకున్నాయి. సినిమాపై అంచనాలు పెంచేశాయి.






# స్వయంభు వర్కింగ్ స్టిల్ బయటకు

టాలీవుడ్ యాక్టర్ నిఖిల్ సిద్దార్ధ నటిస్తోన్న తాజా చిత్రం స్వయంభు. నిఖిల్ తొలి పాన్ ఇండియా సినిమాగా వస్తోన్న 20లో మలయాళ బ్యూటీ సంయుక్తామీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కేజీఎఫ్ చిత్రానికి అదిరిపోయే బీజీఎం అందించిన రవిబస్రూర్ స్వయంభు చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్ అని తెలిసిందే. కాగా చాలా రోజుల తర్వాత స్వయంభు అప్‌డేట్ స్టిల్ రూపంలో బయటకు వచ్చింది. ప్రస్తుతం స్వయంభు మ్యూజిక్ సెషన్స్ కొనసాగుతున్నాయి. రవి బస్రూర్ పాటల రికార్డింగ్ సెషన్‌లో ఉన్నాడు. సరస్వతీ పుత్ర రామజోగయ్య శాస్త్రి, డైరెక్టర్ భరత్ కృష్ణమాచారి, రవి బస్రూర్ కలిసి ఉన్న స్టిల్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఇప్పటికే కార్తికేయ ఫ్రాంచైజీతో నార్త్‌లో మంచి ఫేం సంపాదించిన నిఖిల్‌కు రవిబస్రూర్ బాణీలు మరింత ఇమేజ్‌ను తెచ్చిపెట్టే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయంటున్నారు సినీ జనాలు. ఈ చిత్రానికి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్నాడు. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రాన్ని తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. స్వయంభులో నిఖిల్ యుద్ధ వీరుడిగా ఇదివరకెన్నడూ కనిపించని సర్‌ప్రైజింగ్ లుక్‌లో మెరువబోతున్నట్టు ఇప్పటివరు విడుదల చేసిన పోస్టర్లు చెబుతున్నాయి.





# జానీకో న్యాయం.. జగదీశ్‌కో న్యాయమా?

## బన్నీ తీరుపై నెటిజన్ల కామెంట్స్

మాలీవుడ్‌లో జస్టిస్ హేమ కమిటీ రిపోర్ట్ నెలరోజులుగా హాట్ టాపిక్‌గా మారింది. దీంతో పని వేళల్లో ఇబ్బందులు ఎదుర్కొన్న మహిళలు ధైర్యంగా తమ సమస్యలను బయటపెడుతున్నారు. ఈ విషయంలో ఇప్పటికే చాలామంది మలయాళ నటుల పేర్లు బయటకు వచ్చాయి. ఇదిలా ఉండగా టాలీవుడ్‌లో జానీ మాస్టర్ ఇష్యూ మరింత హాట్ టాపిక్‌గా మారింది. ఎక్కడ చూసినా ఇదే చర్చ. బాధితురాలికి న్యాయం జరగాలన్నదే అందరి ఆకాంక్ష. తనను లైంగికంగా వేధించాడంటూ అసిస్టెంట్ డాన్సర్ పోలీసులకు, ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే! దీనిపై అటు పోలీసులు, ఇటు ఫిల్మ్ ఛాంబర్‌లో ఉన్న విమెన్ ప్రొటెక్టివ్ సెల్ విచారణ కొనసాగిస్తున్నాయి. ఆమెకు అండగా ఉంటామని నటుడు అల్లు అర్జున్ అన్నాడు. పుష్ప 2' షూటింగ్ జరుగుతున్న సమయంలో జగదీష్ అరెస్ట్ అయ్యాడు. ఓ అమ్మాయి ఆత్మహత్య కేసులో తనకు ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ సంబంధం ఉందని ఆ అమ్మాయి తల్లిదండ్రులు పోలీస్‌లను ఆశ్రయించడం తో జగదీష్‌ని అరెస్ట్ చేశారు. అయితే ఆ తరవాత బెయిల్ పై బయటకు వచ్చి, పుష్ప 2 షూటింగ్‌లో పాల్గొన్నాడు. అప్పట్లో జగదీష్ జైల్‌లో ఉంటే పుష్ప 2 షూటింగ్ ఆగిపోయే పరిస్థితి వచ్చింది. ఆ పాత్రలో మరో ఆర్టిస్ట్‌లు రీప్లేస్ చేయలేదు. అందుకోసం నిర్మాతలు ఎంతో కష్టపడి జగదీష్‌ని బయటకు తీసుకొచ్చారని టాక్. జగదీశ్ వల్ల నష్టపోయిన వారిక ఇమాత్రం బన్నీ ఊరడిరపు దక్కలేదు. జగదీష్ విషయంలోనూ బన్నీ కాస్త ఆలోచన చేసిన ఉంటే ఇలాంటి విమర్శలు రాకుండా ఉండేవంటూ కామెంట్ చేస్తున్నారు. సమస్య వచ్చిన క్షణంలో ఏదో మంచి చేసేసినట్లు కాస్త ఎలివేషన్ ఇస్తే.. ఇలాంటి పరిణామాలు ఎదుర్కొవలసి వస్తుందని బన్నీకి నెటిజన్లు హితవు పలుకుతున్నారు.




# మ్యాడ్‌లో లడ్డూగాని.. సాంగ్ విడుదల

సంగీత్ శోభన్, నార్నే నితిన్, రామ్ నితిన్ లీడ్ రోల్స్‌లో కాంబోలో తెరకెక్కిన యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్ మ్యాడ్ . కల్యాణ్ శంకర్ దర్శకత్వం వహించిన ఈ మూవీకి సీక్వెల్ మ్యాడ్ స్క్వేర్ వస్తుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తాజాగా లడ్డూగాని పెళ్లి సాంగ్ ప్రోమోను విడుదల చేశారు. సినిమాలో యూత్‌ను ఇంప్రెస్ చేసే డబుల్ డోస్ వినోదం ఉండబోతున్నట్టు తాజా సాంగ్ ప్రోమోతో చెప్పకనే చెబుతున్నాడు డైరెక్టర్. కాసర్ల శ్యామ్ రాసిన ఈ పాటను భీమ్స్ సిసిరోలియో, మంగ్లీ పాడారు. మ్యాడ్‌లో శ్రీగౌరి ప్రియా రెడ్డి, అనంతికా సనిల్‌కుమార్, గోపికా ఉద్యన్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించారని తెలిసిందే. మరి సీక్వెల్‌లో సందడి చేసే భామలు ఎవరనేది తెలియాల్సి ఉంది. సీక్వెల్ ప్రాజెక్ట్‌ను నాగవంశీ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై హారికా సూర్యదేవర, సాయి సౌజన్య సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నాడు.

# నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభోత్సవం

### హాజరైన మంత్రులు పొంగులేటి, దామోదర, కొండా సురేఖ



**వరంగల్ వాయిస్, నర్సంపేట :** రూ. 183 కోట్లతో నిర్మించిన నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాలను గురువారం రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖలతో కలసి ప్రారంభించారు. నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ రాంచంద్రు నాయక్, ఎంపీ బలరాం నాయక్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు డాక్టర్ మురళి నాయక్, కుడా చైర్మన్ ఇనగల వెంకట్రామి రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, డిఎంఈ వాణి, ప్రజాప్రతినిధులు,కార్పొరేషన్ చైర్మన్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. కళాశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళ క్యాంటీన్ ను మంత్రులు ప్రారంభించి, తయారుచేసిన వివిధ రకాల చిరుతిండ్ల రుచులు చూశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో మంత్రులు మొక్కలు నాటారు. 15 స్వయం సహాయక సంఘాలకు రూ.2కోట్ల విలువైన చెక్కును మంత్రులు అందజేశారు. అనంతరం నర్సంపేట మండలంలోని రాజుపేటలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎస్డీఎఫ్ నిధుల కింద రెండు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించే బంజారా భవన్ నిర్మాణ పనులకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర నరసింహ, కొండా సురేఖ, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ లు శంకుస్థాపన చేశారు. నర్సంపేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో అమృత్ 2.0 పథకం కింద రెండు కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టే 600 కేఎల్ఈఎల్ఎస్ఆర్ నిర్మాణం, అంతర్గత పైప్ లైన్లు పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు.







### స్వాగతం పలికిన ఎమ్మెల్యేలు, ఎంపీలు అధికారులు..

వరంగల్ జిల్లా నర్సంపేట ప్రభుత్వ వైద్య శాల, కళాశాల ప్రారంభోత్సవానికి గురువారంరాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖకు హెలికాప్టర్ లో నర్సంపేటకు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారికి నర్సంపేట శాసనసభ్యుడు దొంతి మాధవరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ రాంచంద్రు నాయక్, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు డాక్టర్ మురళి నాయక్, కె ఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, డీఎంఈ వాణి, డీసీపీ రవీందర్, ఆర్డీఓ కృష్ణవేణి, కార్పొరేషన్ చైర్మన్లు, తదితరులు పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.





# ప్రారంభమైన పితృపక్షాలు

- భాద్రపద విదియ నుండి అమావస్యవరకు
- పితృకర్మలు ఆచరించడానికి అనువైన సమయం
- 15 రోజుల పాటు ప్రతిరోజు చేయవచ్చు
- పితృదోషాలు తొలగిపోయి, వంశవృద్ధికి అనుకూలం
- కాకి రూపంలో సంచరించనున్న పితృదేవతలు !

**వరంగల్ వాయిస్, హనుమకొండ (ఆధ్యాత్మిక చింతన )** : భాద్రపదమాసంలో పౌర్ణమి తరువాత వచ్చే రోజులను పితృపక్షాలు అంటారు. పక్షం అంటే 15 రోజులు పాడ్యమి నుండి అమావస్యవరకు పితృకర్మలు చేయడానికి సరైన కాలం. ఈ రోజులో పితృదేవతలు భూలోకానికి వచ్చి తమ వంశజులకు కష్టాలు తీరుస్తారని నానుడి, పితృదేవతలు కాకి రూపంలో వస్తారని నమ్మకం. అందుకే ఈ 15 రోజులు కాకులకు, ప్రతి రోజు పిండాలు (అన్నముతో లేదా గోదుమ పిండితో నువ్వులు కలిపి ముద్దలు చేసి పెట్టాలి) అలాగే పితృదేవతలకు అర్యం ప్రదాని చేయడం, బ్రాహ్మణులకు శాఖ దానం వంటివి చేసినట్లయిన పితృదేవలు తృప్తి చెందుతారు. మహాలయంలో మనం కాకులకు ఆహారం ఎందుకు పెడతాము? మన పూర్వీకులు కాకులుగా మారారా? అయితే ఇంతటి అల్ప పక్షిగా ఎందుకు మారారు? ఏదైనా పెద్ద స్థాయిలో ఉన్న పక్షిగా ఎందుకు మారలేదు?'అని భక్తుడొకరు పరమాచార్య స్వామివారిని అడిగాడు. స్వామివారు ఒకసారి చిరునవ్వి, 'తమిళంలో మనం కాకిని 'కాకా' అని పిలుస్తాము. క అంటే కాపాత్తు (కాపాడు), రక్షించు అని అర్థం. కనుక నువ్వు కాకికి ఆహారం పెట్టి 'కా కా'అని పిలిస్తే, కాపాడు అని పితృదేవతలని అడిగినట్టు! అందుకే పితృ దేవతలు కాకి రూపంలో వస్తారు. మరొక్క విషయం... కేవలం మహాలయంలోనే కాదు, ప్రతిరోజూ కాకికి ఆహారం పెట్టు. కాకి మనకు అద్వైతాన్ని కూడా నేర్పుతుంది. నువ్వు పెట్టిన ఆహారాన్ని చూడగానే కాకి ఎంతో సంతోషపడి ఆ ఆహారాన్ని స్వీకరిస్తుంది. అది తినడం చూడడం వల్ల నువ్వు కూడా ఆనందాన్ని పొందుతావు. కనుక ఇరువురు ఆనందంగా ఉంటారు. ఇద్దరూ భగవత్ స్వరూపులే!' అని తెలిపారు.

# రాష్ట్రంలోనే ఏకైక రీజినల్ సైన్స్ సెంటర్

- వరంగల్ రీజినల్ సైన్స్ సెంటర్ సందర్శన
- అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
- ఎమ్మెల్యే నాయిని, కలెక్టర్ ప్రావీణ్య



**వరంగల్ వాయిస్, హంటర్ రోడ్డు :** హనుమకొండ హంటర్ రోడు జూ పార్క్ సమీపంలోని రీజనల్ సైన్స్ సెంటర్ లో ఆధునిక సైన్స్ వనరుల కల్పనతో పాటు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి అందజేయాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సైన్స్ సెంటర్ అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ హంటర్ రోడ్డు జూపార్కు సమీపంలోని రీజనల్ సైన్స్ సెంటర్ ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. రీజినల్ సైన్స్ సెంటర్ లోని ఎస్సీ, ఎస్టీ సెల్ భవనంతో పాటు ఆడిటోరియం, ఇన్నోవేషన్ హబ్, ల్యాబ్, ప్రదర్శన యంత్రాలు, సైన్స్ పరికరాలకు సంబంధించిన భవనాలను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య పరిశీలించారు. సంబంధిత ల్యాబ్ లు, ప్రస్తుతం ఉన్న వనరులు, ఇంకా సైన్స్ సెంటర్ కు కావాల్సిన ఆధునిక సైన్స్ వనరుల గురించి, కుడా ఆధ్వర్యంలో మరమ్మతు పనుల కోసం రూ.4 కోట్లతో రూపొందించిన ప్రతిపాదనలను ఎమ్మెల్యే, కలెక్టర్ కు రీజినల్ సైన్స్ సెంటర్ అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఏకైక రీజినల్ సైన్స్ సెంటర్ ఇది అని, సైన్స్ సెంటర్ లో భవనాల మరమ్మతుతో పాటు ఆధునిక సైన్స్ పరికరాలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఎస్సీ, ఎస్టీ సెల్ భవనం చుట్టూ ప్రహరీని నిర్మించాలన్నారు. రీజనల్ సైన్స్ సెంటర్ భూమి ఆక్రమణలకు గురికాకుండా అధికారులు చర్యలు చేపట్టి హద్దులను పెట్టాలన్నారు. రీజనల్ సైన్స్ సెంటర్ లో అత్యవసర పనులు జనవరిలోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. రీజనల్ సైన్స్ సెంటర్ లో ఆధునిక వనరులను సమకూర్చినట్లయితే మరింత ఎక్కువ మందికి సైన్స్ కు సంబంధించిన అనేక అంశాలతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాస్త్ర, సాంకేతిక మండలి మెంబర్ సెక్రెటరీ డాక్టర్ సుంకె రాజేంద్రప్రసాద్, ప్రాజెక్టు డైరెక్టర్ మారుపాక నగేష్, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, ప్రాజెక్టు ఆఫీసర్లు డాక్టర్ రామకృష్ణ, సాంబశివరెడ్డి, రీజనల్ సైన్స్ సెంటర్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఈర్ల రాకేష్, ప్రాజెక్ట్ ఆఫీసర్ నితీష్ రెడ్డి, కుడా ఈఈ భీమ్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఫ్రాంక్లిన్ యూనివర్సిటీకి అంబేడ్కర్ సంపుటాలు అందజేత



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచనలు, ప్రసంగాలు (బీఏడబ్ల్యూఎస్) సంపుటాలను అమెరికా ఓహాయో రాష్ట్రంలోని కొలాంబస్ లో గల ఫ్రాంక్లిన్ విశ్వవిద్యాలయానికి అంబేద్కర్ అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (ఏఏఎన్ఏ)విరాళంగా అందజేసింది. ఈ సందర్భంగా అంబేద్కర్ అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (ఏఏఎన్ఏ) ఆర్గనైజర్ మహేష్ వాస్నిక్ మాట్లాడుతూ 2008లో ఏర్పడిన ఏఏఎన్ఏ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన, అణగారిన సమూహాలను మేల్కొల్పడం లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. డాక్టర్ బీఆర్ రచనలు గల మొత్తం 18 సంపుటాలు ఈ విశ్వవిద్యాలయ గ్రంథాలయానికి అందజేయబడ్డాయని తెలిపారు. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా, కెనడాలో ఉన్న అంబేద్కర్ వాదుల కోసం కీలకంగా పనిచేస్తుందని తెలిపారు. ఫ్రాంక్లిన్ విశ్వవిద్యాలయం నుంచి మాస్టర్స్ పూర్తి చేసిన దండు నవకిరణ్ ఈ విరాళాన్ని సాకారం చేయడంలో కీలక పాత్ర పోషించారన్నారు. పుస్తకాల ఎంట్రీ చేసేందుకు అవసరమైన సాంకేతిక, అధికారిక ప్రామాణికతలను పూర్తి చేసి, ఫ్రాంక్లిన్ విశ్వవిద్యాలయ గ్రంథాలయంలో స్థానం కల్పించారని, ఈ పుస్తకాలను స్వీకరించిన యూనివర్సిటీ అధ్యాపకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ బీఏడబ్ల్యూఎస్ పుస్తకాలు, హ్యూమానిటీస్, రిలీజియస్ స్టడీస్, ఎకనామిక్స్, మరిన్ని సంబంధిత అధ్యయన రంగాలలో పరిశోధన చేస్తున్న విద్యార్థులకు దోహదపడటానికి అందుబాటులో ఉంటాయన్నారు. అంతేకాకుండా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజకీయాలు, ప్రపంచ మతాలు, న్యాయవ్యవస్థ, ఆర్థికశాస్త్రం, సమాజ శాస్త్రం, మానవ శాస్త్రం, సైకాలజీ, సామాజిక న్యాయం, భారత రాజ్యాంగం వంటి వివిధ రంగాలలో చేసిన విశాలమైన రచనలు ఈ సంపుటాల్లో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్రాంక్లిన్ యూనివర్సిటీ అధ్యాపకులు, గ్రంథాలయ హెడ్ హెలీసాడార్గన్, ఆర్గనైజర్లు దండు నవకిరణ్, దర్శనాల సుష్మా, సీనియర్ జర్నలిస్టు, అడ్వొకేట్ దండు మోహన్ తదితరులు పాల్గొన్నారు.